ప్రజాశక్తి
శుక్రవారం 16 ఆగస్టు 2024
5
అనంతపురం

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవవందనం చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, ఎస్పీ మురళీకృష్ణ తదితరులు

అనంతను అగ్రగామిగా నిలుపుదాం

జిల్లా అభివృద్ధి సందేశాన్ని విన్పిస్తున్న మంత్రి కేశవ్

- అభివృద్ధి దిశగా జిల్లాను తీసుకెళ్దాం
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ అధికారులకు అవార్డులు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించి, అనంతపురం జిల్లాను రాష్ట్రంలో అగ్రభాన నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, ఎస్పీ మురళీకృష్ణతో కలిసి మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. మంత్రికి పరేడ్ కమాండర్ చేత 'రాష్ట్రీయ సెల్యూట్' సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో చేపట్టి, అమలు చేస్తున్న అభివద్ధి కార్యక్రమాలపై ప్రజలకు మంత్రి తన సందేశం ద్వారా తెలియజేశారు.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమరయోధుల పోరాటబలం... అమరవీరుల త్యాగఫలం... బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయమే భారతదేశ స్వాతంత్ర్యం అన్నారు. మహాత్మాగాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, లాలా లజపతిరాయ్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి సమరయోధులు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారన్నారు. అనంతపురం జిల్లా నుంచి పప్పూరు రామాచార్యులు, కైప సుబ్రమణ్య శర్మ, గుత్తి కేశవ పిళ్ళై, ఐదుకల్లు సదాశివన్, గుత్తి రామకృష్ణ, పెద్దగొంది కొండప్ప శ్రేష్టి, జీవరత్నమ్మ, ఆదిశేషయ్య, హంపన్న వంటి ఎందరో మహానుభావులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రజలందరికీ మేలు జరిగే పాలన అందిస్తున్నట్లు చెప్పారు. అధికారం చేపట్టిన తొలి రోజే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, ఎన్టీఆర్ భరోసా పించన్ల పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్యగణన ఫైళ్లపై ముఖ్యమంత్రి తొలి సంతకాలు చేసి ప్రజలపై ఆయనకున్న విశ్వసనీయతను చాటుకున్నారని చెప్పారు. ఉచిత ఇసుక పాలసీని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధే ధ్యేయం

ప్రజా ప్రతినిధులు, అధికారులందరూ సమన్వయంగా పనిచేసి అనంతపురం జిల్లాను అగ్రపథంలో నిలిపేందుకు అందరం అంకిత భావంతో కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు 2,707 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ అనుసంధానం ద్వారా రూ.224.18 లక్షల కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేశామన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగాన్ని పారదోలేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా సీడాప్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో పాటు భోజనం, వసతి కల్పించి, ప్రైవేట్ సంస్థల నందు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా పరిధిలోనికి 3,257 చికిత్సలను తీసుకువచ్చామన్నారు. "స్టాప్ డయేరియా కార్యక్రమం" చేపట్టి డయేరియా మరణాలు సంభవించకుండా అరికట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తల్లికి వందనం పథకం కింద నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించేందుకు మార్గదర్శకలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్ లోపు మెగా డీఎస్సీ నిర్వహించేందుకుగాను జూలై నెలలో ఏపీ టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) నోటిఫికేషన్ విడుదల చేసి ఆగస్టు 3వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. అక్టోబర్ నెలలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని చర్యలూ తీసుకున్నాం. రైతు సంక్షేమమే ధ్యేయంగా పీఎం కిసాన్ పథకం కింద 2024-25వ ఏడాది మొదటి విడతగా జిల్లాలో 2.77 లక్షల మంది రైతు కుటుంబాలకు రూ.555.89 కోట్లను ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులను పూర్తి స్థాయిలో అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సంవత్సరం 37,500 హెక్టార్లలో సూక్ష్మనీటి పరికరాలను అందించడానికి లక్ష్యంగా నిర్ధేశించుకున్నట్లు తెలియజేశారు. 2,958 నూతన వ్యవసాయ విద్యుత్ సర్వీసులను రైతులకు మంజూరు చేశామన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ ద్వారా రిజర్వాయర్లు నింపి చివరి ఆయకట్టు వరకు సాగునీరు, తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం కేటాయించి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించనున్నట్లు తెలియజేశారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డితో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వేడుకలను వీక్షిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, ఎస్పీ మురళీకృష్ణ

ప్రదర్శన నిర్వహిస్తున్న చిన్నారులు

గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రముఖులు

ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతి కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏర్పాటు చేసిన శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ అహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతపురం పోలీస్ హెడ్ క్వార్టర్స్, రక్షక ప్రీ ప్రైమరీ పాఠశాల స్కూల్‌కు చెందిన 36 మంది విద్యార్థులు నిర్వహించిన దేశ్ కి రంగీలా పాట ఆకట్టుకుంది. బుక్కరాయసముద్రం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు 90 మంది ఆరు నిమిషాల పాటు నిర్వహించిన పాడుదమా స్వేచ్ఛా గీతం.. ఎగరేయుధమా జాతి పతాకం, ఆత్మకూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు 90మంది ఆరు నిమిషాల పాటు నిర్వహించిన మూడు రంగుల జెండా అనే పాట, అనంతపురం కెఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల చెందిన 130 మంది విద్యార్థులు ఒకే ఒక్క దేశం ఓంకారమై నినాదించింది., గొల్లపల్లి మౌంటోస్సరీ పాఠశాలకు చెందిన 350 మంది విద్యార్థులు జై హింద్ ఇండియా. కూడేరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంకు చెందిన 90 మంది బాలికలు భారత ఖండమే నా దేశం.. అంటూ చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో ఆత్మకూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు, గొల్లపల్లి మౌంటిస్సోరీ పాఠశాల విద్యార్థులు సంయుక్తంగా మొదటి స్థానంలో నిలిచారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు అందరికీ జ్ఞాపికలను అందించారు. అంతకుముందు 15 మంది జిల్లా అధికారులు, 372 మంది జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులకు ఉత్తమ అవార్డులు, 21 ప్రభుత్వ శాఖలకు ఐఎస్ఒ సర్టిఫికెట్‌లను ఆర్డీవోలు, ఆయా శాఖల జిల్లా అధికారులకు మంత్రి అందజేశారు. ఇక శకటాల ప్రదర్శనలో వ్యవసాయ శాఖ శకటం మొదటి స్థానం, వైద్య, ఆరోగ్య శాఖ శకటం ద్వితీయ, హౌసింగ్ శాఖ శకటాలు మూడవ స్థానంలో నిలిచాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ పరిశీలించారు. స్టాల్స్‌లో ఐసిడిఎస్ మొదటి స్థానం, ఫిషరీస్ రెండవ, ఏపీఎంఐపి మూడో స్థానంలో నిలిచింది.

ప్రదర్శనలో మొదటి బహుమతి పొందిన వ్యవసాయ శాఖ శకటం

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న జూనియర్ న్యాయవాదులు

జూనియర్ న్యాయవాదులకు ఆర్థిక భరోసా ఇవ్వండి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

జూనియర్ న్యాయవాదులకు లా నేస్తం పథకం ద్వారా రూ. వెయ్యి స్టైఫండ్ అమలు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని అఖిల భారత న్యాయవాదుల సంఘం (ఐలూ) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.ఈరమసప్ప, ఎం.సతీష్‌లు కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించి లా నేస్తం పథకం రూ.10 వేలు అమలు చేయాలని కోరారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేసి, హెల్త్ స్కీం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యచంద్ర, సహాయ కార్యదర్శి ఎం.పురుషోత్తం, జిల్లా కమిటీ సభ్యులు అశోక్, చంద్ర శేఖర్, వెంకటేష్, హనుమంతు, రామాంజినేయులు పాల్గొన్నారు.

ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించండి

ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వ కళాశాలల ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు కాంతారావు, రామాంజినేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన మంత్రి వీలైనంత త్వరలో అద్యాపకుల రెగ్యులరైజేషన్‌కు సంబంధించి న్యాయపరమైన సమస్యలు ఏవైన ఉంటే వాటిని తొలగించి క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు మక్బుల్, మూర్తి, కృపానంద తదితరులు పాల్గొన్నారు.

సర్పంచి సొంత నిధులతో సభావేదిక నిర్మాణం

గుమ్మఘట్ట : మండల పరిధిలోని మారంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు సర్పంచి జ్యోతి సొంత ఖర్చులతో సమావేశ వేదిక నిర్మించి పాఠశాలకు అందించినట్లు ఎంఇఒ నాగమణి తెలిపారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని సర్పంచి జ్యోతి దంపతులు సొంత నిధులతో సభావేదిక, జాతీయ పతాకం ఎగురవేసేందుకు కట్ట కటించడం సంతోషకరమన్నారు. అనంతరం సర్పంచి జ్యోతి, రామాంజనేయులును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండారెడ్డి, రామాంజనేయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన రామాంజినేయులు

అనంతపురం కలెక్టరేట్ : రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ను టిడిపి ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజినేయులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉండవల్లిలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఎస్సీల సమస్యలపై వివరించారు. ప్రతిపక్షంలో తాను నిర్వహించిన పార్టీ కార్యక్రమాల గురించి, టిడిపి బలోపేతం కోసం నిర్వహించిన కార్యక్రమాలపై మంత్రికి వివరించారు. మంత్రి స్పందిస్తూ పార్టీ గెలుపు కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు.

వైద్యురాలిపై అత్యాచారం చేసిన వ్యక్తిని శిక్షించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కలకత్తాలో వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ డిమాండ్ చేశారు. వైద్యురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని నిందితున్ని శిక్షించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు సర్వజనాసుత్రి ఎదుట గురువారం నిరసన దీక్ష నిర్వహించారు. దీక్షలకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, అధ్యక్షులు సిద్ధూ, గర్ల్స్ కన్వీనర్ రజిత హాజరై మాట్లాడుతూ మెడిసిన్ చదువుతున్నటువంటి జూనియర్ డాక్టర్‌ను గ్యాంగ్ రేప్ చేసి హత్య చేయడం దారుణం అన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భీమేష్, శివ, గణేష్, సాయి, వీరు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ వైద్యుల నిరసనకు మద్దతు తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

వైద్యుల నిరసన

పెద్దపప్పూరు : పశ్చిమ బెంగాల్‌లోని మెడికల్ కళాశాల ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎస్.ఉషారాణి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఇందులో భాగంగా ఆమె ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు షర్మష్‌వలి, లక్ష్మీకుమారి, ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశాభివృద్ధికి నిస్వార్థంగా పనిచేయాలి

జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి హెచ్.సుదర్శనరావు

గౌరవవందనం స్వీకరిస్తున్న జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి సుదర్శనరావు

ప్రజాశక్తి-అనంతపురం

దేశాభివృద్ధి కోసం నిస్వార్థంగా కృషి చేయాలని జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జెఎన్‌టియులోని క్రీడా మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఎన్‌సిసి, ఎంబిఎ, జాతీయ సేవా పథకం వాలంటీర్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం, అమరవీరుల త్యాగఫలమే నేటి మన స్వాతంత్ర్యం అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ప్రస్తుత వేడుకల్లో ప్రతి ఒక్క భారతీయుడు తమ ఇళ్లపై త్రివర్ణ పతాకాన్ని ఎగురు వేయడం దేశానికే గర్వకారణమన్నారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి ఎన్.దేవన్న, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ, స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జోజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శారద, జాతీయ సేవాపథకం ప్రోగ్రాం ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో పలువురు బాధ్యతల స్వీకరణ

అనంతపురం : జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పి.చెన్నారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డికి ఇన్‌ఛార్జి ఉపకులపతి సుదర్శనరావు, ఎస్‌వి.సత్యనారాయణ, కళాశాల డిప్యూటీ రిజిస్ట్రార్‌లు రంగానాయక్, దుర్గా ప్రసాద్, యూనివర్సిటీ డైరెక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

అకడమిక్ డైరెక్టర్‌గా ఎస్‌వి.సత్యనారాయణ

జెఎన్‌టియు అకడమిక్ డైరెక్టర్‌గా ఎస్‌వి.సత్యనారాయణ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అకడమిక్ డైరెక్టర్‌గా బాధ్యతలు అప్పగించినందుకు ఇన్‌ఛార్జి విసి సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

పరిశోధన అభివృద్ధి విభాగం డైరెక్టర్‌గా వైశాలి జి.ఘోర్పడే

జెఎన్‌టియు పరిశోధన అభివృద్ధి డైరెక్టర్‌గా వైశాలి జి.ఘోర్పడే బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, పిఆర్.భానుమూర్తి, సి.శశిధర్, బి.ఈశ్వర్‌రెడ్డి, యూనివర్సిటీ డైరెక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

అకడమిక్ డైరెక్టర్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, పరిశోధన విభాగం డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వారికి అభినందనలు

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

సూర్య ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని సాయినగర్ 9వ క్రాస్‌లో నూతనంగా నిర్మించిన సూర్య హాస్పిటల్‌ను ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలంతోపాటు ప్రజలకు ఆధునిక వైద్యసేవలు అందుబాటులోకి రావాలని సూచించారు. సూర్య హాస్పిటల్ యాజమాన్యం ఆ దిశగా ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సూర్య హాస్పిటల్ అధినేత డాక్టర్ సూర్యప్రకాష్, డాక్టర్ సాయి కిరణ్మయి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా అనంతపురం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి మన్ననలు పొందామన్నారు. మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అత్యాధునికమైన నూతన హంగులతో అన్ని రకాల సౌకర్యాలతో సూర్య హాస్పిటల్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి ప్రసాద్, సురేంద్రబాబు, ఎంఎస్.రాజు, వైద్యులు శ్రీనాథ్, శ్రీనివాసులు, పవన్ కుమార్‌రెడ్డి, గుత్తా రవీంద్ర, రవి, శ్రీనివాస్, పద్మావతి, దివ్య, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దపప్పూరు

మండల పరిధిలోని ముచ్చుకోట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు, ప్రజలకు విద్యుత్‌సమస్య లేకుండా చూడాలన్న ఉద్దేశంతోనే సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున అధికారులు కూడా విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ డిఇ వరద రాజశేఖర్, ఎడి వసంతయ్య, ఎఇ నరసింహులు, టిడిపి నాయకులు సీనియర్ నాయకులు భాస్కర్‌రెడ్డి, యువ నాయకులు లోక్‌నాథ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

అనంతపురం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రియా ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరానికి రెండో రోజు గురువారం విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా షుగర్, బిపి,ఈసీజీ, గుండె, కిడ్నీ, లివర్, థైరాయిడ్, నరాలకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మోదుపల్లి లక్ష్మీప్రసాద్, సీఈఒ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి పొంగిపొర్లుతున్న వాగులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలానికి ఎగువ ప్రాంతాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం కురిసిన వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. వేదవతి నదిలో వరద ప్రవాహం కనిపించింది. రెండు నెలల నుంచి ఎదురుచూస్తున్న రైతులు రాత్రి కురిసిన వర్షంతో హర్షం వ్యక్తం చేశారు. తుంగభద్ర జలాశయం నుంచి రావాల్సిన నీటి వాటా సకాలంలో రాకపోయినా ఈ వర్షాలకు రైతులు నాట్లు వేయడం, మెట్ట భూముల్లో పంటల సాగుకు సమాయత్తమయ్యారు. అవసరం మేరకు విత్తనాలు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు. అలాగే ఎరువులు, మందులను ఎమ్మార్పీకే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

రెపరెపలాడిన జాతీయ పతాకం

జిల్లావ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

మంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న ఎస్‌బి ఏఎస్‌ఐ మల్లేష్

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అనంతపురం రేంజ్ కార్యాలయంలో డిఐజి డాక్టర్ షిమోసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిఐలు, ఏఆర్ అధికారులు, డిఐజి రేంజ్ క్యాంపు కార్యాలయాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కెవి.మురళీకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బ్రిటీష్ దొర దాస్యశృంఖలాల నుంచి భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చినప్పటి నుంచి నేటి వరకూ ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూసేలా అన్నిరంగాల్లో ఎదగడం జాతి యావత్తు గర్వించదగ్గ విషయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం సాధించిన ఘనత మనకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయ భాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఏఆర్ డీఎస్పీ జి.మునిరాజ, సిఐలు ధరణీకిశోర్, ఇందిర, ఆర్ఐ రాముడు, జిల్లా పోలీసు కార్యాలయ ఏఓ శంకర్, జిల్లా పోలీసు కార్యాలయ సూపరింటెండెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ మునిరాజ, స్పెషల్ బ్రాంచి సిఐ ధరణీకిశోర్, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎస్పీ సీసీ ఆంజనేయ ప్రసాద్, జిల్లా స్పెషల్ బ్రాంచి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో ఎజిఎం సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, ఎఒ గోపాల్, డీన్‌లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, అకడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జిలు నీరజ, భారతి, మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే కమ్మభవన్ సమీపంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎజిఎంతోపాటు ప్రిన్సిపాల్ విశ్వనాథ్, కోఆర్డినేటర్ రాధాకృష్ణనాయుడు, డీన్స్ రిషిబాల, ముత్యాలన్న, సతీష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదిమూర్తి నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శాంత పాల్గొన్నారు.

హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ చైతన్య బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎజిఎంతోపాటు ప్రిన్సిపాల్ సమీనాఖాన్, వైస్ ప్రిన్సిపల్ షమీనా, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగభూషణం, డీన్ సత్యనారాయణ, చంద్రమోహన్ పాల్గొన్నారు.

డాక్టర్ కెఎస్ఎఆర్ గఫూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రిలో జాతీయ బహుళార్థక సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ రజాక్ గఫూర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే 3వరోడ్డులోని సాయి విజ్ఞాన్ పాఠశాలలో స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాసులు, కరుణాకర్, ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్ : జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తర్వాత శాంతి కపోతాలను ఎగురవేశారు. అనంతరం జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెపి ఇన్‌ఛార్జి ముఖ్య కార్య నిర్వహణ అధికారి ప్రభాకర్‌రావు, కార్యాలయ పరిపాలనాధికారులు పాల్గొన్నారు.

కోవూరు నగర్‌లో ఉన్న స్వామి దయానంద సేవా ఆశ్రమం (ఏం ఫర్ సేవ)లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.నిర్మలామురళి, ఆశ్రమం నిర్వాహకులు స్వామి సత్యాత్మనంద, చక్రపాణి, ఎస్‌కెయు అసిస్టెంట్ రిజిస్టర్ క్రిష్టయ్య, అడ్వకేట్ గోపీ, కళావతి, శివ పాల్గొన్నారు.

గుత్తి రోడ్డులోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు కరస్పాండెంట్ శివశంకర్ పిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాప్తాడు : మండలవ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ అనిల్‌కుమార్, ఆర్.చంద్రశేఖర్, మండల సర్వేయర్ సుకర్ణ, వీఆర్వోలు ముకుంద, మంతేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కమిటీ ఛైర్మన్ జి.లక్ష్మీదేవి జాతీయ పతాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచి తిరుపాలు, కమిటీ ఉప ఛైర్మన్ సి.లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలాగే అనంతపురం రూరల్ డీఎస్పీ పోలీసు కార్యాలయంలో డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అలాగే మాంటిస్సోరి ఎలీట్ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ భరత్‌కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట : లక్ష్మీ మహిళా సమాఖ్యలో ఎపిఎం కళానాయక్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీ బాబయ్య, ఎఫ్ఓసి డైరెక్టర్ నాగిరెడ్డి, అమరేష్, యానిమేటర్లు ప్రసాద్, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

అలాగే పిహెచ్‌సిలో డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలాజీనాయక్, డాక్టర్ రామ్‌కిషోర్, సిహెచ్ఓ మురళీధర్, సూపర్‌వైజర్, ఆదిబయమ్మ, స్టాఫ్ నర్సులు, ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నగరంలోని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటిఎం పి.రమేష్‌బాబు, లా ఆఫీసర్ చంద్రశేఖర్, సివిల్ ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా జిల్లా వ్యాప్తంగా 11 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ మహమ్మద్ వసీం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, డిప్యూటీ మేయర్లు వాసంతి, విజయ భాస్కర్‌రెడ్డి, కమిషనర్ పివివిఎస్.మూర్తి,కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ వెంకటేశ్వరమ్మ, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి శ్రీదేవి, ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇఒ రాముడు, ఎఒ కార్యాలయంలో ఎఇఒ సునీత, గృహ నిర్మాణశాఖ కార్యాలయంలో ఎఇ నెట్టికంటయ్య, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ ఉషా, బాలుర, బాలికల వసతి గృహాల్లో వార్డెన్లు సంజీవరాయుడు, ఉమాదేవి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ చిన్నరెడ్డెప్ప, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి వరలక్ష్మి తదితరులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

బుక్కరాయసముద్రం : మండలవ్యాప్తంగా జాతీయ పతాకాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ తేజోష్ణ, మాజీ జడ్పిటిసి కాటప్ప రామలింగారెడ్డి, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు పసుపుల హనుమంతురెడ్డి, ముంటిమడుగు కేశవరెడ్డి, పర్వతనేని శ్రీధర్‌బాబు, మండల కన్వీనర్ అశోక్‌కుమార్, పొడరాళ్ల రవీంద్ర, కేసన్న, ఓబుళపతి ు పాల్గొన్నారు.

నార్పల : మండలవ్యాప్తంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అరుణకుమారి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నాగేశ్వరరావు, జడ్పిటిసి నాగరత్నమ్మ, ఎంపిడిఒ దివాకర్, ఎంఇఒ కార్యాలయంలో విద్యాధికారులు కృష్ణయ్య, నారపరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, ప్రభుత్వ బాలర బాలికల పాఠశాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, నాగేష్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచి సుప్రియ, కార్యదర్శి అశ్వర్థనాయుడు, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి చెన్న జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగరత్నమ్మ, మండల విస్తరణ అధికారి శైలజారాణి, ఉపసర్పంచి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని బొందలవాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో వైస్‌సర్పంచి ఆలం వెంకట నరసానాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నారాయణస్వామి, బయన్న, బాబు, సచివాలయ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

శింగనమల : మండల వ్యాప్తంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నవర్వహించారు. ఇందులో భాగంగా ఆయ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. కాగా గుమ్మేపల్లి గ్రామంలో సర్పంచి దేగల లలితమ్మ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, కులశేఖర్‌రెడ్డి, నాగేశ్వరావు, దేగల శ్రీనివాసులు, పాఠశాల కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ ఆచారి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : ఎంతో మంది మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితమే స్వాతంత్య్ర దినోత్సవం అని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాకేంద్రంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సానేపల్లి మంగమ్మ, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, సీనియర్ నాయకులు మీసాల రంగన్న, మాజీ టిటిడిపి బోరు మాజీ సభ్యులు అశ్వర్థనాయక్, ఏడీసీసీబీ మాజీ ఛైర్మన్ బోయ వీరాంజినేయులు, రాష్ట్ర కార్యదర్శి గౌస్‌బేగ్, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు సైపుల్లాబేగ్, ఎగ్గుల శ్రీనివాసులు, శ్రీదేవి, కగజ్ ఘర్ రిజ్వాన్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిరెడ్డి నరేంద్రరెడ్డి, నగర అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, మహిళలు కృష్ణవేణి, భారతి, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఎంసి వైస్‌ఛైర్మన్ నబిరసూల్, పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్సీపీ యూనిట్ అధికారి రామాంజనేయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టణంలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్‌పర్సన్ హరిత, ప్రధానోపాధ్యాయులు రామ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు జయరామ్ తనయుడు ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఇఒఆర్‌డి శశికళ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌస్, ఎంపిపి భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఆర్ఆర్.రమేష్, ముసలిరెడ్డి, బొమ్మామోహన్, తేల్‌బాషా, వడ్డే శివ, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే పామిడి పట్నంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలలో గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, ఎంపీడీవో కార్యాలయం, విద్యుత్ శాఖ కార్యాలయం, వైద్యశాఖ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, రిజిస్టర్ కార్యాలయం,పంచాయతీ, వెటర్నరీ హాస్పిటల్, వెలుగు, కార్యాలయాలలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు.

స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసిల్దార్ శ్రీధర్ మూర్తి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ ఆగస్టు 15 అంటే బ్రిటిష్ వలస పాలకుల నుంచి విముక్తి పొంది స్వయం ప్రతిపత్తిని సాధించిన రోజు అని అన్నారు. మన స్వాతంత్ర వీరుల త్యాగాలకు బలిదానాలకు ఈరోజు నివాళి అర్పించే రోజు. గాంధీజీ, సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయులు మనకు స్వాతంత్రం కోసం తమ జీవితాలను అర్పించారు. వారి స్ఫూర్తితో మనం మన దేశాన్ని అభివద్ధి చేయాలి, భగత్ సింగ్ రాణీ లక్ష్మీబాయి, సుఖ్ దేవ్, రాజగురు వంటి వీరులు కూడా మన స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు అన్నారు. మన దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటూ అభివద్ధి పథంలో ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీనారాయణ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నిజాం, మండల సర్వేయర్ మురళీధర్, వీఆర్వోలు, వీఆర్ఏలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : నగరంలోని ఆజాద్ నగర్‌లో ఉన్న నవభారత్ పాఠశాలలో కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిట్టూరు కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలాగే గుత్తిరోడ్డులో ఉన్న సంఘమేష్ నగర్‌లో ఉన్న మాంటిస్సోరి విద్యాసంస్థల్లో పాఠశాల కరస్పాండెంట్ సూర్యనారాయణరెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి మాధవి, ప్రిన్సిపాళ్లు పద్మావతి, రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

అలాగే ఫెర్రర్‌నగర్‌లో మోక్షిత్ పాఠశాలలో కరస్పాండెంట్ సుబ్బారెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌కాలనీలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో కరస్పాండెంట్ గౌసియాభాను జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అలమూరు రోడ్డులోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ బండి రమేష్‌బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఓ మనోహర్‌రెడ్డి, డిప్లొమా ప్రిన్సిపాల్ వైభవ్, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయంలో డిటి మల్లేష్‌ప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ సుబ్రమణ్యం, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి, ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇఒ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం అర్బన్ : స్వాతంత్య్ర సమరయోధుల స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఇబి.దేవి సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్‌కుమార్‌తో ప్రశంసాపత్రాలు అందుకున్న 23 మందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్‌రావు, ప్రోగ్రాం అధికారులు సుజాత, అనుపమ జేమ్స్, నారాయణస్వామి, రవిశంకర్, గంగాధర్‌రెడ్డి, మలేరియా అధికారి ఓబులు, స్టాటిస్టికల్ అధికారి మహమ్మద్ రఫీ, డెమో త్యాగరాజు, ఆరోగ్య విద్య బోధన అధికారి గంగాధర్, శ్రీనివాసులు సీనియర్ అసిస్టెంట్లు సురేష్‌కుమార్, పవన్, కమలాకర్ రాజు, కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మెరుగైన సేవలు అందించినందుకు డిఎంహెచ్ఓ ఇబి.దేవికి మంత్రి, కలెక్టర్ అవార్డు అందజేశారు. ఇకపోతే పరేడ్ మైదానంలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనలో వైద్య ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన శకటానికి రెండో బహుమతి రావడంపై వైద్యశాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

గుత్తి : మండల వ్యాప్తంగా గురువారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. న్యాయస్థానాల ప్రాంగణంలో న్యాయమూర్తులు, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హెచ్.ఓబిలేసు, ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో డిఇఇ ఎస్.రెహనావాసీమ్, ఎఇఇ పీఎం.మంజునాథ్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ ఢిల్లేశ్వరి, వ్యవసాయ కార్యాలయంలో ఎడిఎ ఎం.వెంకటరాముడు, రైల్వే లోకో డీజిల్‌షెడ్‌లో సీనియర్ డిఎంఇ ప్రమోద్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ గురునాథ్, గాంధీ కూడలిలో టిడిపి నాయకుడు గుమ్మనూరు నారాయణ, శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద బలిజ సంక్షేమ సంఘం నాయకులు, పెన్ననర్లు భవనంలో అధ్యక్షుడు కె.అబూబకర్, గుత్తి-అనంతపురం రోడ్డులో ఉన్న మదరసాలో సఫా బైతుల్ మాల్ అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ హక్, దాసరి కాలనీలో ఐద్వా మండల కార్యదర్శి రేణుక, టిఐ ప్రాజెక్టు కార్యాలయంలో పీఎం జి.రమేష్, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎన్.రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ బి.నబిరసూల్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవ సలహాదారు రంగనాథరావు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, విశ్రాంత ఉపాధ్యాయులు సిరిపురం నాగరాజు, ఎస్ఐ శివ, కరస్పాండెంట్ మారెన్న, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

అలాగే పంచాయతీ కార్యాలయంలో ఎంపిడిఒ రామచంద్ర ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, సర్పంచి సాలీబాయి, మాజీ ఎంపిటిసి కంచి రాముడు, లక్ష్మీబాయి, మాజీ సర్పంచి వన్నూరుస్వామి, త్రివేదినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఎస్.ఎం హాజీబాషా పూలతో ప్రత్యేకంగా జాతీయ పతాకాన్ని రూపొందించి దేశభక్తిని చాటుకున్నాడు.

పట్టణంలోని పద్మవాణి పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నాగపీరయ్య త్రీవర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

కుందుర్పి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి కమలా నాగరాజు, జడ్పిటిసి రాధాస్వామి, తహశీల్దార్ శ్రీనివాసులు, సబ్ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం : 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప, టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, వైసిపి కార్యాలయం వద్ద పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి రమ్య, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ రఘు, పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్వాతంత్య్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. విద్యాసంస్థల వద్ద ప్రిన్సిపళ్లు, హెచ్ఎంలు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగం వల్ల దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందన్నారు. స్వాతంత్య్ర ఫలాలను అందరికీ అందించేందుకు కేంద్రం, రాష్ట్రంలోని ఎన్‌డిఎ(కూటమి) ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తుల వేషధారణలు, ఉపన్యాసాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

రాయదుర్గం రూరల్ : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి విద్యావతి ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి మల్లికార్జున, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ చిక్కన్న, సీనియర్ అసిస్టెంట్ రవిచంద్ర ఆజాద్, జూనియర్ అసిస్టెంట్ రాజసింహ, వైసిపి నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం : పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ముందుగా మహాత్మగాంధీ విగ్రహానికి, అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, వాల్మీకి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ భవన్ వద్ద స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. అనం తరం ఆర్‌డిఒ, డీఎస్పీ, తహశీల్దార్, ఎంపిడిఒ, మున్సిపల్ కార్యాలయాల వద్ద జెండాను ఎగరవేశారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. రోగులకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. స్థానిక కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేపీఎల్ క్రికెట్ టోర్నీని ప్రారంభించారు. ఇందులో 8 జట్లు తలపడ్డాయి. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి సుభాన్, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాణి సుష్మిత, డీఎస్పీ రవిబాబు జెండా వందనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో సాల్మన్, నాయకులు మోరేపల్లి మల్లికార్జున, కరణం రామ్మోహన్‌చౌదరి, లక్ష్మీనారాయణ, వైపి.రమేష్, గోల్డ్ వెంకటేశులు, శ్రీరాములు, దండ వెంకటేశులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పంద్రా గస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మునివేలు, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ఉమ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులు, ఆసుపత్రిలో డాక్టర్ శ్రీలక్ష్మి, పశువైద్యశాలలో డాక్టర్ వెంకటరెడ్డి, ఆయా గ్రామాల సచివాలయాల వద్ద, విద్యాసంస్థల్లో హెచ్ఎంలు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో ఆటల పోటీల విజేత విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.

బ్రహ్మసముద్రం : మండలంలో ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సుమతి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఓ దాసానాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పరుశురాముడు, ఎంఆర్‌సిలో ఎంఇఒ ఓబుళపతి, ఆసుపత్రిలో వైద్యాధికారి రాజేష్, కెజిబివిలో ఎస్ఓ మహాలక్ష్మి, బాలయేసు గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సౌభాగ్యవతి, ఐకెపి కార్యాలయంలో ఎపిఎం నీలమణి, పశువుల ఆసుపత్రిలో పశు వైద్యాధికారి నవీన్‌కుమార్, పాఠశాలల్లో ఎస్ఎంసి ఛైర్మన్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆటల పోటీల విజేత విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

గార్లదిన్నె : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఈరమ్మ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వెంకటనారాయణ, ఎంపిడిఒ విజయభాస్కర్, వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో సోమశేఖర్, తదితరులు జాతీయ పతాకాలను ఎగురవేశారు.

జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

నవభారత్ పాఠశాలలో భరతమాత వేషధారణలో విద్యార్థిని

జిల్లా కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు

నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదిమూర్తినగర్‌లోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు

అవార్డు అందుకున్న కెజిబివి విద్యార్థులు

అవార్డును అందుకుంటున్న దృశ్యం

ఆత్మకూరు : జిల్లాకేంద్రంలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మండల కేంద్రంలోని కెజిబివి విద్యార్థులు అవార్డు అందుకున్నారు. సాతంత్య్ర వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక వేడుకల్లో మొదటి బహుమతి సాధించారు. ఇందుకు మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్‌కుమార్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ఎస్ఓ నిమరోజ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసలు

అనంతపురం అర్బన్ : అనంతపురం ఉమ్మడి జిల్లాల పరిధిలో జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యం క్రింద వివిధ క్యాడర్లలో పనిచేస్తూ పురస్కారాలు అందుకున్న ఉద్యోగులను జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ గురువారం అభినందించారు.

పుట్లూరు : పుట్లూరు ఐకెపి ఎపిఎం వెంకట్రామిరెడ్డి ఉత్తమ అవార్డు లభించింది. ఈమేరకు జిల్లాకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో వెంకట్రామిరెడ్డికి మంత్రి, కలెక్టర్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

పామిడి : అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన జిల్లాస్థాయి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎంపిడిఒ ప్రభాకర్‌నాయక్, పంచాయతీ కార్యాలయంలో పని చేసే బిల్ కలెక్టర్ శ్రీనివాసు, స్పెషల్ బ్రాంచి కానిస్టేబుల్ నాగార్జున ఉత్తమ అవార్డులు అందుకున్నారు. వీరికి మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే మండలంలోని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ ఉత్తమ వైద్యుడిగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

నార్పల : మండల పరిధిలోని కేసేపల్లి రామ సచివాలయ సంక్షేమ విద్యా సహాయకులు రాజశేఖర్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈమేరకు మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

పెద్దవడుగూరు : మండలంలోని మేడిమాకులపల్లికి చెందిన విఆర్ఒ సోమశేఖర్ గురువారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్‌కుమార్‌తో ఉత్తమ ప్రశంసాపత్రం అవార్డును అందుకున్నారు.

గార్లదిన్నె : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు ఎస్ఐ గౌస్ మహమ్మద్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈమేరకు జిల్లాకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పయ్యావుల కేశవ్, ఎస్పీ మురళీకృష్ణతో అవార్డును అందుకున్నారు.

గుత్తి : పంచాయతీరాజ్ శాఖ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డిఎల్. మురళీధర్‌కు ఉత్తమ అవార్డు దక్కింది. ఈమేరకు జిల్లాకేంద్రంలో రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ వినోద్‌కుమార్ డిఎల్.మురళీధర్‌కు ప్రశంస పత్రం అందజేశారు.

ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న మురళీధర్

నేరాలు ఘోరాలు

ట్రాక్టర్ ట్రాలీ పడి రైతు మృతి

మృతిచెందిన సుంకన్న

గుత్తి : మండలంలోని తొండపాడు గ్రామంలో బుధవారం రాత్రి ట్రాక్టర్ ట్రాలీ మీద పడి ఓ రైతు మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. తొండపాడు గ్రామానికి చెందిన సుంకన్న (45) అనే రైతు గ్రామ సమీపంలో ఉన్న తమ పొలం వద్దకు గడ్డి తేవడానికి ట్రాక్టర్‌లో వెళ్లాడు. అక్కడ ట్రాక్టరు ట్రాలీ స్టక్ కావడంతో ఆ రైతు ఇంజన్ నుంచి కిందికి దిగి ట్రాలీ పరిశీలిస్తుండగా అది ఉన్నఫలంగా మీద పడింది. ఇంటి నుంచి వెళ్లిన సుంకన్న ఎంతసేపటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలానికి వెళ్లి పరిశీలించారు. ట్రాలీ కింద ఉన్న అతన్ని బయటికి తీసి గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మతి చెందినట్లు వెల్లడించారు. రైతు మతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

అనుమానాస్పదంగా వ్యక్తి...

మృతిచెందిన నిజలింగప్ప

గుమ్మఘట్ట : మండల కేంద్రానికి చెందిన నిజలింగప్ప (45) అనుమానాస్పదంగా మృతిచెందాడు. భార్య వరలక్ష్మి తెలిపిన వివరాల మేరకు.. కూలి పని చేసుకుని జీవించే నిజలింగప్ప రోజూ మాదిరితే గుమ్మగట్టకు చెందిన రుద్రమణి తోటకు పనికి వెళ్లాడు. పొలంలో పనిచేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో హుటాహుటిన రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే నిజలింగప్ప మృతిచెందినట్లు ధ్రువీకరించారు. మృతుడికి భార్యతోపాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇంటిదిక్కు కోల్పోవడంతో ప్రభుత్వం ఆదుకోవాలని మృతుడి భార్య కోరింది. వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

గర్భిణి మృతి

మృతిచెందిన కావేరి

మండల పరిధిలోని కె.పి.కుంట గ్రామానికి చెందిన నిండు గర్భిణీ గొల్ల కావేరి (27) మృతిచెందింది. వివరాల్లోకి వెళ్తే.. గొల్ల కావేరి ఇంటి వద్ద జరిగిన ఓ ప్రమాదంలో కింద పడింది. వెంటనే భర్త శివన్న స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అయితే అక్కడ డాక్టర్ లేకపోవడంతో నర్సులు మాత్రమే చికిత్స చేసిందన్నారు. అయినా చికిత్స చేసినా ఫలితం లేకపోవడంతో మెరుగైన చికిత్స కోసం రాయదుర్గం తరలించాలని చెప్పారు. వెంటనే 108కు ఫోన్ చేసినా దాదాపు రెండు గంటలైనా రాలేదని వాపోయాడు. దీంతో ప్రయివేటు వాహనం తీసుకుని రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా తల్లితోపాటు కడుపులో బిడ్డ కూడా చనిపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

పుట్లూరు : మండలంలోని కుమ్మనమల గ్రామం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. యల్లనూరు మండలం గొద్దుమర్రి గ్రామానికి చెందిన ఆరవేటి ప్రవీణ్‌తోపాటు ఇసుక ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మామిడి మొక్కలు ధ్వంసం

నేలకొరిగిన మామిడి మొక్కలు

గుంతకల్లు రూరల్ : మండల పరిధిలోని నక్కనదొడ్డి గ్రామానికి చెందిన రైతు పార్వతమ్మ పొలంలో సాగు చేసిన దాదాపు 150 మామిడి మొక్కలను సమీప బంధువులు ధ్వంసం చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. పార్వతమ్మ కుమారుడు వివేకానంద గురువారం ఉదయం కూలీలతో వెళ్లి 150 మామిడి మొక్కలు నాటాడు. అదేరోజు సమీప బంధువులు లక్ష్మీనారాయణ, సుంకప్ప, సువర్ణ, జ్యోతి, లేపాక్షితోపాటు మరో ఆరుగురు మధ్యాహ్నం పొలానికి వెళ్లి మామిడి మొక్కలను పెకలించారు. విషయం తెలుసుకున్న బాధితురాలు పార్వతమ్మ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.